# Nettlinx profit 1.44 cr

| Pub Date: | 16 Feb 2017 | Publication: | Sakshi | Edition: | Bangalore |
|---|---|---|---|---|---|
| Journalist: | Bureau | Language: | Telugu | Page No.: | 12 |
| CCM: | 12.88 | MAV: | 10817.26 | Circulation | 24000 |



## నెట్‌లింక్స్ లాభం రూ.1.44 కోట్లు

**హైదరాబాద్:** నెట్‌లింక్స్ కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో రూ.1.44 కోట్ల నికర లాభం సాధించింది. గత క్యూ3లో రూ.0.83 కోట్ల నికర లాభం వచ్చిందని హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇంటర్నెట్ సర్వీసులందజేసే నెట్‌లింక్స్ కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. నెట్‌లింక్స్ ఆక్వా వంటి అనుబంధ కంపెనీల విలీనం, గ్రూప్ పునర్వ్యస్థీకరణ కారణంగా ఈ రంగంలో బలమైన కంపెనీగా అవతరించామని నెట్‌లింక్స్ ఎండీ రోహిత్ లోకా రెడ్డి పేర్కొన్నారు. మొత్తం ఆదాయం రూ.5.8 కోట్ల నుంచి రూ.4.4 కోట్లకు చేరిందని, షేర్‌వారీ ఆర్జన(ఈపీఎస్) 83 పైసల నుంచి రూ.1.44కు పెరిగిందని తెలిపారు. జర్మనీకి చెందిన బిజినెస్ మేనేజ్‌మెంట్ కంపెనీ, సలియన్ ఎస్ఈలో 95 శాతం వాటా కొనుగోలు చేయడం ద్వారా యూరోప్ మార్కెట్లోకి ప్రవేశించామని వివరించారు.